గ్రేడింగ్.. ప్రగతికి పెన్నిధి

ద్వాక్రా సంఘాల సంస్థాగత నిర్మాణం గాడిలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా ముందడుగు వేస్తూ గ్రేడింగ్ విధానానికి శ్రీకారం చుట్టింది. ఫలితంగా సంఘాలు బలోపేతమై, మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదం కలగనుంది.

- ద్వాక్రా సంఘాల ఆర్థిక బలోపేతానికి చర్యలు
- నిర్వహణ తీరు ఆధారంగా గ్రేడింగ్


ద్వాక్రా సభ్యులకు గ్రేడింగ్‌పై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం

పాలసముద్రం: రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం కొత్త ప్రణాళికతో ముందుకుసాగుతోంది. స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసే దిశగా వాటి పని తీరును ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రధానంగా 12 అంశాలకు సంబంధించి 100 మార్కులు కేటాయించి, వాటి ఆధారంగా గ్రేడింగ్ ఇస్తోంది. సంఘాల పనితీరు కొలమానంగా ఏ, బీ, సీ, డీ గ్రేడ్ ఇస్తోంది. ఏ గ్రేడ్ వచ్చిన మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వనుంది. ఇప్పటికే మహిళ సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రణాళికను అమలు చేస్తోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సున్నా వడ్డీ పథకం అమలు చేసి, ద్వాక్రా సంఘాల మహిళల ఆర్థిక ఎదుగుదలకు బాసటగా నిలిచింది. తాజాగా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తోంది.

తుది దశలో గ్రేడింగ్ ప్రక్రియ

కొన్ని మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించకుండా, రుణాల వాయిదాల చెల్లింపులో తీవ్రజాప్యం చేస్తున్నాయి. ఈ క్రమంలో నూతన విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే 12 అంశాల్లో సంఘాల పనితీరును విశ్లేషిస్తూ ఏ, బీ, సీ, డీ గ్రేడ్ ఇవ్వనున్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో 10,766 ద్వాక్రా సంఘాలుండగా ఇప్పటివరకు 4,885 సంఘాలు గ్రేడింగ్ ప్రక్రియ పూర్తి అయింది. మరో 5,881 సంఘాల గ్రేడింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మార్కుల ఆధారంగా 80 శాతం దాటితే ఏ గ్రేడ్, 55 నుంచి 80 శాతం ఉంటే బీ, 55 నుంచి 30 శాతం ఉంటే సీ, 30 శాతం లోపు ఉంటే డీ గ్రేడ్ ఇస్తున్నారు.

బ్యాంకు రుణాలతో ఊతం

గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ) పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తున్నాయి. వీటితో పాటుఅదనంగా వ్యాపారాలు చేసుకునే మహిళలకు స్త్రీనిధి ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరు చేస్తున్నారు. గతంలో మహిళా సంఘాల్లో సభ్యురాలిగా ఉంటే చాలా రుణాలు అందేవి. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి సంఘాల పనితీరు పరిగణనలోకి తీసుకుని గ్రేడింగ్ ఆధారంగా రుణాలను మంజూరు చేయనున్నారు. ద్వాక్రా సంఘాల నిర్వహణ తీరు, సమావేశాల ఫొటోలను ప్రత్యేక పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సమావేశాలు నిర్వహణతో సంఘంలో ఏం జరుగుతుందో ప్రతి సభ్యురాలు తెలుసుకునేందుకు వీలుంటుంది. తద్వారా వెనుకంజలో ఉన్న సంఘాలు బలోపేతమయ్యేందుకు మార్గం సుగమమవుతుంది.

మార్కుల కేటాయింపు ఇలా..

అంశాలు	కేటాయించే మార్కులు
క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహణ -	5
సభ్యుల హాజరు -	10
క్రమం తప్పని పొదుపు -	10
పొదుపు పుస్తకాల నిర్వహణ -	7
అప్పు వసూలు -	8
సీఐఎఫ్ వసూలు -	5
స్త్రీనిధి వసూలు -	10
ఇతర వసూళ్లు -	5
బ్యాంకు రుణ వాయిదాల చెల్లింపు -	10
సంఘం రుణ వసూలు -	10
సంఘం నుంచి బ్యాంకు చెల్లింపులు -	10
మండల సమాఖ్య చెల్లింపులకు - 10 మార్కులు	

మండలం	సంఘాలు	సభ్యుల సంఖ్య	గ్రేడింగ్ పూర్తయిన సంఘాలు
గంగాధరనెల్లూరు -	1485	19,305	1097
శ్రీరంగరాజుపురం -	1007	13.091	696
కార్వేటినగరం -	1040	14.560	945
వెదురుకుప్పం -	1122	14.586	782
పెనుమూరు -	979	12.727	903
పాలసముద్రం -	513	5526	462

సకాలంలో రుణాల చెల్లింపు



ప్రభుత్వం చేపట్టిన గ్రేడింగ్ పద్ధతి బాగుంది. సంఘాల పని తీరు ఆధారంగా గ్రేడింగ్ ఇస్తే ఆయా సంఘాలు మరింత బలోపేతమవుతాయి. దీంతో సకాలంలో రుణాలు చెల్లించేందుకు వీలవుతుంది. ద్వాక్రా సంఘాలు సక్రమంగా పనిచేయడానికి ఈ విధానం సంఘాల ఉన్నతికి దోహదపడుతుంది.
– పీ.రాణి, పాలసముద్రం, సంఘ సభ్యురాలు

డొల్లతనం బయటపడుతుంది



గ్రేడింగ్ విధానం అమలులోకి వస్తే పనిచేయని సంఘాల డొల్లతనం బయటపడుతుంది. సున్నా వడ్డీ రుణాలు, రుణమాఫీ తదితరాలు అర్హత ఉన్న సంఘాలకు మాత్రమే అందుతుంది. గ్రేడింగ్ విధానంతో మహిళా సంఘాల బలోపేతమవుతాయి.
– ఏ.లిల్లీ, పాలసముద్రం

సంఘాల బలోపేతమే లక్ష్యం



స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. క్రమం తప్పకుండా సమావేశాలు, పుస్తకాల నిర్వహణ, సభ్యుల హాజరు తదితరాలు ప్రామాణికంగా తీసుకుని సంఘాలను నాలుగు గ్రేడ్‌లుగా విభజిస్తాం. వీటి ఆధారంగా రుణాలు మంజూరు చేసి, మహిళల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తాం. అన్ని సంఘాలను ఏగ్రేడ్ లోకి తీసుకొస్తాం.
– ఫరీద్ మస్తాన్, ఏపీఎం, ఐకేపీ

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ


పుత్తూరులో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న నేతలు

పుత్తూరు రూరల్: స్థానిక వైద్య విధాన పరిషత్‌లో బుధవారం పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులకు 'రోజా చారిటబుల్‌ట్రస్ట్' ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా వితరణతో గర్భిణులు, వారి సహాయకులకు వెజిటబుల్ ఫలావ్, వైట్‌రైస్, గుడ్డు, కరీస్, పచ్చడి, సాంబారు, రసం, పెరుగు అన్నం, చిక్కీ, అరటి పండు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్ చిట్టిబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నారాయణస్వామి, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీటి శుద్ధి యంత్రం వితరణ


నీటి శుద్ధి యంత్రం అందజేస్తున్న ఎల్‌ఐసీ ఉద్యోగులు

పుత్తూరు రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పిచ్చాటూరులోని వృద్ధాశ్రమానికి నీటిశుద్ధి వితరణ చేశారు. యూనియన్ కార్యదర్శి ఎస్.లక్ష్మణకుమార్ మాట్లాడుతూ ఎల్ఐసీ యూనియన్లు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోందని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పి.భాను, మహిళా ఉద్యోగులు రాజరాజేశ్వరి, మహావాణి, ఇందుమతి, రమాదేవి, మాధవి, వృద్ధాశ్రమ నిర్వాహకులు త్యాగరాజు, ఎల్ఐసీ యూనియన్ నాయకులు దస్తగిరి, రామకృష్ణ, డిల్లీ, వేలాయుధం, వెంకటేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

జ్వరాలపై అపోహలొద్దు


వ్యాక్సిన్ నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

కార్వేటినగరం: ఫ్లూ జ్వరాలపై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ హెచ్3, ఎన్2 వైరస్‌తో జ్వరం, గొంతు నొప్పి, వళ్లు నొప్పులు, తీవ్రమైన తలనొప్పి తదితర లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందాలని సూచించారు. ఈ వైరస్‌తో కలిగే ఇబ్బందులు వారం రోజుల పాటు ఉంటాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట డాక్టర్ పాండియన్, పర్యవేక్షకులు అంభరిషీరాజు ఉన్నారు.

సృష్టికి మూలం స్త్రీ



కార్వేటినగరం: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ విజయులురెడ్డి


నగరి: కేక్ కట్‌చేసి చేస్తున్న మహిళలు


పుత్తూరు: ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

పుత్తూరు రూరల్: సృష్టికి మూలం స్త్రీ అని, ఆమెను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగలాపురం ఎంఈఓ బాబయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేడు మనదేశానికి ఓ మహిళ రాష్ట్రపతిగా ఉండడం దేశానికే గర్వకారణమన్నారు. పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మావుళ్లయ్య, కుప్పయ్య, బాలసుబ్రమణ్యం, నరేంద్ర, అమర్‌నాథ్‌రెడ్డి, కన్నెప్ప తదితరులు పాల్గొన్నారు.

హక్కులను తెలుసుకోవాలి

మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలని సీనియర్ న్యాయవాది మురగేసన్‌రెడ్డి చెప్పారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ బాలికల ప్రభుత్వ వసతి గృహం వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

అన్ని రంగాల్లోను రాణించాలి

పెనుమూరు(కార్వేటినగరం): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జువారి వ్యవసాయ అభివృద్ధి ప్రయోగశాల డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ బీ సుధానంద్ అన్నారు. బుధవారం మండలంలోని గంధంపాడివారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. వ్యవసాయ రంగంలో ప్రతిభ కనబరిచిన మహిళలు, ఆదర్శ మహిళారైతులను గుర్తించి, వారికి వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారి సిద్ధారెడ్డి, ఎన్.వినోద్‌కుమార్, వీరాచారి పాల్గొన్నారు.

మహిళలే వైఎస్సార్ సీపీకి పునాదులు

నగరి : మహిళలే వైఎస్సార్ సీపీ పునాదులని మంత్రి ఆర్కేరోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద మహిళాదినోత్సవం నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులను ఆయన సత్కరించారు. కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ వైఎస్సా ర్ సీపీ అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పథకాన్ని మహిళకు చెందేలానే అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, రాష్ట్ర కమిటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

గోల్డెన్ సిటీలో మహిళా దినోత్సవం

పట్టణంలోని గోల్డెన్ సిటీలో మహిళలు బుధవారం మహిళాదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అందరికీ కేక్ పంపిణీ చేశారు. ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు.

స్త్రీ శక్తిని గుర్తించడానికి ఒక్కరోజు సరిపోదు

కార్వేటినగరం: స్త్రీ శక్తిని గుర్తించడానికి ఒక్కరోజు సరిపోదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి పనిని పురుషులతో సమానంగా స్త్రీలు చేయగలరని, వారికున్న యుక్తి, శక్తిని ఉపయోగించేకునే ప్రపంచ దేశాలు సైతం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతున్నాయన్నారు. అనంతరం ఉమన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ సీఎస్ లత ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనంజయరెడ్డి, అధ్యాపకులు డాక్టర్ బాల సుబ్రమణ్యం, విష్ణుప్రియ, లావణ్య, భార్గవి, నర్మద, అశ్విని, గీత, లోకేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైద్యపరీక్షలు చేసుకోవాలి


బీపీ చెక్ చేస్తున్న సూపర్‌వైజర్ సుశీల

పాలసముద్రం : గర్భిణులు రక్త పరీక్షలు చేయించుకున్న తరువాతే ఇతర పరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. బుధవారం పాలసముద్రం ఆరోగ్య ఉప కేంద్రంలో సూపర్‌వైజర్లు మురళి, సుశీల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యపరీక్షలను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం చేయించాలన్నారు. గర్భిణులు ప్రసవించే వరకు ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గంగాగౌరి పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవం

శ్రీరంగరాజపురం: మండలంలోని మంగుంటలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఎనిమిదో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 6 గంటలకు సుప్రభాతం, అభిషేకం, 9 గంటలకు యాగశాల, ప్రవేశ ఆరాధన, గణపతి పూజ, మహాసంకల్పం, సంపూర్ణ పూర్ణహూతి, బలిహరణం, చక్రస్నానం నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. మధ్యాహ్నం అన్నదానం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. ఉభయకర్తలు మల్లికార్జున రెడ్డి, సునీత, ఆలయ ధర్మకర్త ప్రసాద్‌రెడ్డి, అర్చకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

నగరి : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి జన్మనక్షత్రమైన ఉత్తరా నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప భజనలు, అర్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, భజనల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయంలో పండగ వాతావరణం నెలకొంది. కన్నప్ప అన్నదానానికి ఉభయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మురళి, భక్తులు మునస్వామి, రమేష్ బాబు, జయచంద్ర మేస్త్రీ, దుర్గాప్రకాష్ స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

గరుడవాహనంపై వెంకన్న


గరుడ వాహనంపై విహరిస్తున్న వేంకటేశ్వరస్వామి

వెదురుకుప్పం: మండలంలోని చిన్నకొమర గుంటలో ఉన్న పద్మావతీ ఆండాల్ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షికోత్సవంలో భాగంగా బుధవారం స్వామివారు గరుడ వాహనంపై విహరించారు. ఆలయంలో వేకువజామున స్వామి వారి మూల విరాట్‌కు అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, పసుపు, చందన, నారికేళ జలాలతో తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి విశేషాలంకరణ చేసి, గరుడ వాహనంపై కొలువు దీర్చి మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులిచ్చి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై వెబ్‌సైట్



చిత్తూరు కార్పొరేషన్: చిత్తూరుకు చెందిన హేమవిజయ్ మహిళా దినోత్సవం సందర్భంగా www.weheardyou.in అనే వెబ్‌సైట్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతులమీదుగా ఆయన నివాసంలో ప్రారంభించారు. మహిళల భద్రత కోసం దీన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీన్ని వినియోగించుకోవాలన్నారు. మహిళలు నలుగురితో చెప్పుకోలేని కులదూషణ, వరకట్న వేధింపులు, ఇతర కుటుంబ సమస్యలు ఈ వెబ్‌సైటు ద్వారా తెలియజేవచ్చని నిర్వాహకురాలు హేమవిజయ్ తెలిపారు. అందుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, సలహాలను విశ్రాంత పోలీసులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తల ద్వారా బాధితులకు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో శైలప్రసాద్, శాంతి, పాల్, రుతూ, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి


పుత్తూరు: ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్


జీడీనెల్లూరు: ప్రచారం చేస్తున్న మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి


పాలసముద్రం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు


మాట్లాడుతున్న దయాసాగర్‌రెడ్డి


తిరుమణ్యంలో ప్రచారం చేస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జయప్రకాష్ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం ఆయన మహిళాదినోత్సవం సందర్భంగా మహిళా పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎంపీపీ మునివేలు గోపాలకృష్ణాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కాంతమ్మ, కోఆప్షన్ సభ్యుడు రాంబత్తయ్య, సర్పంచ్ వేలాయుధం తదితరులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం

గంగాధరనెల్లూరు: ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. మండలంలోని వరత్తూరు, బుక్కాపట్నం, దళవాయిపల్లె, ఎస్ఎస్‌కొండ గ్రామాల్లో ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును శ్యామ్ ప్రసాద్‌రెడ్డికి వేసి, గెలిపించాలని అభ్యర్థించారు. మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చిన్నమరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఏకాంబరం, ఏఎంసీ వైస్ చైర్మన్ వేలుమొదలియార్, మాజీ కన్వీనర్ సురేంద్రరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

పేర్నాటిని బలపరుద్దాం

పాలసముద్రం: వైఎస్సార్ సీపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ తెలిపారు. బుధవారం మండలంలోని వనదుర్గాపురం, బలిజకండ్రిగ, తొట్టికండ్రిగ గ్రామాల్లో ప్రచారం చేశారు. కరపత్రాలు, బ్యాలెట్ నమూనా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గోవిందరాజులు, ఆర్బీకే మండల చైర్మన్ పోలయ్య, సుందరరాజు, చంద్రశేఖర్ రాజు, చలపతి, వరదరాజు, అరుల్, కుట్టి, రవిరెడ్డి, షణ్ముగరెడ్డి, చిరంజీవి, గోపాల్, సిద్ధమండడి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపునకు కృషి చేయండి

శ్రీరంగరాజపురం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, గృహ సారథుల మండల కన్వీనర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, నాయకులు జనార్దన్, మణి, దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని ఆదరించండి

పెనుమూరు(కార్వేటినగరం): ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని ఆదరించి, అధిక మెజారిటీతో గెలిపించాలని ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయకుమార్‌రెడ్డి, దూదిమోహన్, యశోదారెడ్డి పాల్గొన్నారు.

అఖండ విజయానికి కృషి చేద్దాం

ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలుపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ సముద్రం దయాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పులిగుండు ఆలయ సమీపంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపాదించిన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమలతరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామియాదవ్ పాల్గొన్నారు.

పేర్నాటిని గెలిపించండి

వడమాలపేట : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటిని గెలిపించాలని మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి కోరారు. బుధవారం వడమాలపేట మండలం తిరుమణ్యం పంచాయతీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ లోకేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రవి, సర్పంచ్ శ్రీవిద్య, కమల, సుధీర్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, అయ్యప్పరెడ్డి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం


మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

గంగాధరనెల్లూరు: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఎవరూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని ఆరోగ్యవిద్యాధికారి రాజేంద్రప్రసాద్ సూచించారు. మండలంలోని బుక్కాపట్నంలో బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా ఆడపిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే మూడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధిస్తారని చెప్పారు. స్త్రీ,పురుష అసమానతలు రూపు మాపేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు. ఆడపిల్లలకు 21 ఏళ్లు పూర్తయిన తరువాతనే వివాహం చేయాలన్నారు. వివాహ వయస్సు ముందు వివాహం జరిపిస్తే మాతాశిశు మరణాలు జరిగేందుకు అవకాశం ఉందన్నారు. ఆడబిడ్డను బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు.

కోలాహలంగా హోలీ సంబరాలు


హోలీ వేడుకలు జరుపుకుంటున్న చిన్నారులు

పాలసముద్రం : మండలంలోని అన్ని గ్రామాల్లో కోలాహలంగా బుధవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ పరస్పరం రంగులు చల్లుకున్నారు. శ్రీకావేరిరాజుపురం, సన్నగుంట గ్రామాల్లోని గిరిజనులు తమ సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు. ఎండు ఆవు పేడతో జొన్నరొట్టలు చేసి, బంధుమిత్రులకు పంపిణీ చేశారు. ముఖ్యంగా చిన్నారులు అదికంగా పలు రంగుల పౌడర్లు, పెయింటను చల్లుకున్నారు. శ్రీకావేరిరాజుపురం, వెంగళరాజుకుప్పం, పాలసముద్రం, వనదుర్గాపురం గ్రామాల్లోని చిన్నారులు ఉట్టికొట్టి రంగులు చల్లుకుని, ఉల్లాసంగా హోలీ పండుగ జరుపుకున్నారు.

రాగిజావతో సంపూర్ణ పోషణ



నగరి : ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థికీ సంపూర్ణ పోషకాహారం అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజన పథకంలో మార్పులకు నాంది పలికింది. ఈ పథకంలో ప్రస్తుతం అందిస్తున్న మెనూలో వచ్చే నెల 10వ తేదీ నుంచి విద్యార్థులకు రాగిజావ అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటుగా గోరుముద్ద పథకంలో సంపూర్ణ పోషకాహారం అందిస్తున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న మెనూకు అదనంగా రాగిజావ కూడా అందించనున్నారు. వచ్చే నెల నుంచి విద్యార్థులకు మూడు రోజులు అనగా మంగళ, గురు, శని వారాల్లో రాగిజావ అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం ప్రతి పాఠశాలకు ప్రభుత్వమే నేరుగా రాగిపిండి, బెల్లం సరఫరా చేస్తుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చే నెలలో దీన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

ప్రస్తుత మెనూ

సోమవారం : వెజ్ పలావు, గుడ్డు కూర, చిక్కి
మంగళవారం: పులిహోర, దొండకాయ చట్నీ, గుడ్డు
బుధవారం : వెజ్ బిర్యానీ, బంగాళదుంప కూర, గుడ్డు, చిక్కి
గురువారం: లెమన్ రైస్, టమాటా చట్నీ, గుడ్డు
శుక్రవారం: పప్పు ఆకుకూర, అన్నం, గుడ్లు, చిక్కి
శనివారం: ఆకుకూరతో తయారు చేసిన అన్నం, స్వీట్ పొంగల్

వచ్చే నెల నుంచి ప్రస్తుతం అమలు చేస్తున్న మెనూతో పాటుగా మూడు రోజులు రాగిజావ అందించేలా కార్యాచరణ రూపొందించారు.

అమలు తీరిది...

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 319 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 34,870 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. రోజుకు సుమారుగా 30,250 మంది విద్యార్థులు జగనన్న గోరుముద్దలో భాగంగా స్కూళ్లలో భోజనం చేస్తున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న మెనూకు అదనంగా వచ్చే నెల నుంచి విద్యార్థులకు రాగిజావ అందించనున్నారు.

పుష్కలంగా పోషకాలు



రాగిపిండిలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకల దృఢత్వానికి ఎంతో ఉపయోగపడుతుంది. వేరుశనగ, నువ్వులు, ఆకుకూరలు, గుడ్లుతో పాటుగా రాగిపిండిలో ఐరెన్ కంటెంట్ ఉంటుంది. ఇది విద్యార్థుల్లో రక్తహీనతను నివారించి శక్తిని, బలాన్ని అందిస్తాయి. పిల్లల్లో ఎదుగుదల బాగుంటుంది.
– బాలకృష్ణనాయక్, మెడికల్ సూపరింటిండెంట్